ఆఫ్ఘనిస్తాన్‌లో భారీ వర్షాలు : 33 మంది మృతి

ఆఫ్ఘనిస్తాన్ : గత మూడు రోజులుగా ఎడతెరిపిలేకుండా ఆఫ్ఘనిస్తాన్‌లో కురుస్తోన్న భారీ వర్షాలకు దాదాపు 33మంది మరణించారు. మరో 27మందికి గాయాలయ్యాయి. దీనిపై తాలిబన్ అధికార ప్రతినిధి ఆదివారం అధికారికంగా సమాచారమిచ్చారు. ఆకస్మిక వరదలు రాజధాని కాబూల్‌తోపాటు పలు ప్రావిన్సులను ప్రభావితం చేశాయని రాష్ట్ర ప్రకతి విపత్తు నిర్వహణ మంత్రిత్వ శాఖ తాలిబన్ ప్రతినిధి అబ్దుల్లా జనన్ సైక్ తెలిపారు. 600కు పైగా ఇళ్లు దెబ్బతిన్నాయి లేదా ధ్వంసమయ్యాయని, దాదాపు 200 పశువులు చనిపోయాయని చెప్పారు. వరదల కారణంగా దాదాపు 800 హెక్టార్ల వ్యవసాయ భూమి, 85 కిలోమీటర్లకు పైగా రోడ్లు దెబ్బతిన్నాయని తెలిపారు. పశ్చిమ ఫరా, హెరాత్, దక్షిణ జబుల్, కాందహార్ ప్రావిన్సులు ఎక్కువగా దెబ్బతిన్నాయి. ఆఫ్ఘనిస్తాన్‌లోని 34 ప్రావిన్సుల్లో చాలా వరకు రానున్న రోజుల్లో మరింత వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనాలు వేసింది.

రాహుల్ గాంధీ హెలికాప్టర్‌లో ఎన్నికల అధికారుల సోదాలు

నీలగిరి (తమిళనాడు) : లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తుండగా ... ఎన్నికల అధికారులు ఎక్కడికక్కడ తనిఖీలను ముమ్మరం చేశారు. ముఖ్యంగా రాష్ట్రాల సరిహద్దుల్లో ప్రతి వాహనాన్ని సోదా చేస్తున్నారు. తాజాగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హెలికాప్టర్‌ను అధికారులు తనిఖీ చేశారు. తమిళనాడులోని నీలగిరిలో అధికారులు తనిఖీలు చేపట్టారు. తమిళనాడులోని నీలగిరి పార్లమెంటరీ స్థానం నుంచి పోటీ చేస్తున్న డీఎంకే అభ్యర్థి ఎ.రాజాకు మద్దతుగా రాహుల్ గాంధీ సోమవారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ క్రమంలో హెలికాప్టర్ అక్కడ ల్యాండ్ అయిన తర్వాత ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు సోదాలు నిర్వహించారని పోలీసులు తెలిపారు. దాదాపు 10 నిమిషాల పాటు ఈ సోదాలు జరిగాయి. ఇందులో ఎలాంటి నగదు, వస్తువులు లభించలేదని అధికారులు తెలిపారు. అనంతరం రాహుల్ గాంధీ ప్రచారం ముగించుకుని తన పార్లమెంటరీ నియోజకవర్గం కేరళలోని వయనాడ్‌కు వెళ్లారు.

అక్కడ బహిరంగ సభతో సహా ప్రచార కార్యకలాపాల్లో పాల్గొన్నారు. వయనాడ్ నియోజకవర్గానికి ఏప్రిల్ 26న పోలింగ్ జరగనుంది. వయనాడ్ నుంచి రెండోసారి పోటీలో ఉన్న ఆయన ఎన్నికల ప్రచారంలో దూసుకెళుతున్నారు.

ఇద్దరు కుకీల మృతిపై జీరో ఎఫ్ఐఆర్

ఇంఫాల్ : మణిపూర్‌లో హింసాకాండ కొనసాగుతోంది. కాంగ్‌పోక్సీ జిల్లా సరిహద్దుల్లో శనివారం ఉదయం మొయితీలు జరిపిన కాల్పుల్లో ఇద్దరు కుకీ వాలంటీర్లు మృతిచెందిన సంగతి తెలిసిందే. వారి మృతదేహాలను చిద్రం చేసినట్లు కుకీలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇద్దరు కుకీ వాలంటర్లీ మృతిపై కాంగ్‌పోక్సీ పోలీస్ స్టేషన్‌లో రెండు జీరో ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్లు మణిపూర్ పోలీసులు ఆదివారం తెలిపారు. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. చట్టవ్యతిరేక కార్యకలాపాల (నివారణ) చట్టం సెక్షన్ 16, ఎస్సి,ఎస్‌టి (అత్యాచార నిరోధక) చట్టం సెక్షన్ 3, ఐపిసిలోని హత్య, నేరపూరిత కుట్ర, అల్లర్లు, బెదిరింపులు, సంబంధిత నేరాలు, ఆయుధ చట్టంలోని సెక్షన్ల కింద నమోదు చేసినట్లు ఆ వర్గాలు పేర్కొన్నాయి. మృతులను కాంగ్‌పోక్సీ జిల్లాలోని కె. సాజాగ్ గ్రామానికి చెందిన కమ్మిన్‌లాల్ లుఫెంగ్ (23), బాంగ్‌జాంగ్ గ్రామానికి చెందిన కామ్లెన్‌సాత్ లుంకిమ్ (25)లుగా గుర్తించారు. వారి మృతిపై ఆరంబై తెంగోల్ సభ్యులు కూడా ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

రక్షణ చర్యలేవీ

మణిపూర్ ట్రైబల్స్ ఫోరమ్ ఢిల్లీ ఆగ్రహం

ఇంఫాల్ : తమకు భద్రత కల్పించడంలో, రక్షణ చర్యలు చేపట్టడంలో ప్రభుత్వం విఫలమైందని మణిపూర్ ట్రైబల్స్ ఫోరమ్ ఢిల్లీ (ఎంటిఎఫ్‌డి) ఆగ్రహం వ్యక్తం చేసింది. మణిపూర్ అల్లర్లపై దత్తా పదస్లాగికర్ డిజిపి (రిటైర్డ్) నేతృత్వంలో సుప్రీంకోర్టు నియమించిన దర్యాప్తు కమిటీకి ఎంటిఎఫ్‌డి ఆదివారం లేఖ రాసింది. లుఫెంగ్, లుంకిమ్‌లను అత్యంత క్రూరంగా వారి పాదాలను తాళ్లతో కట్టి కొండపైకి లాగారని, హత్య చేసిన తర్వాత మృతదేహాలను కొడవలితో ముక్కలుగా నరికి ఊరేగించిన దృశ్యాలు సోషల్‌మీడియాలో వైరలయ్యాయని పేర్కొన్నారు. గతేడాది మే నుండి తమ కమ్యూనిటీని రక్షించమని పోలీసులు, న్యాయవ్యవస్థను వేడుకుంటున్నామని, తమ ప్రాణాల రక్షణ కోసం ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరో నాలుగు రోజుల్లో ఎన్నికలు ప్రారంభం కానున్న సమయంలో ఓటింగ్‌లో పాల్గొంటే తమ ప్రాణాలకు ముప్పు అని ఈ హత్యలు హెచ్చరిస్తున్నాయని తెలిపారు. మణిపూర్‌లో లోక్‌సభ ఎన్నికలు ఏప్రిల్ 19, ఏప్రిల్ 26 రెండు దశల్లో జరగనున్నాయి. కుకీ జిల్లాలైన చురాచంద్‌పూర్, కాంగ్‌పోక్సీలను మొదటి దశకు షెడ్యూల్ చేయగా, ఔటర్ మణిపూర్ రెండవ దశలో పోలింగ్‌లో పాల్గొననుంది.

సరబ్‌జిత్ సింగ్ హత్యలో అనుమానితుడుపై కాల్పులు

లాహోర్ : పాకిస్తాన్‌లోని లాహోర్ జైల్లో 2013లో భారత గూఢచారిగా అనుమానిస్తున్న సరబ్‌జిత్ సింగ్ హత్య ఘటనలో నిర్దోషిగా విడుదలైన వ్యక్తిపై కాల్పులు జరిగిన ఘటనపై పాకిస్తాన్ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. లాహోర్‌లో ఆదివారం జరిగిన కాల్పుల్లో అమీర్ తాంబా తీవ్రంగా గాయపడ్డాడని పాకిస్తాన్ వార్తాపత్రిక డాన్ సోమవారం తెలిపింది. తాంబా సోదరుడు సర్ఫరాజ్‌ను, పోలీసు అధికారిని ఉటంకిస్తూ డాన్ ఈ వార్త ప్రచురించింది. కాల్పుల్లో తాంబా చనిపోయాడని పాకిస్తాన్, భారత్‌లో పలు మీడియా వార్తలు ఆదివారం వెలువడ్డాయి. సరబ్‌జిత్ సింగ్ మృతి విషయంలో తాంబా అనుమానితుడుగా వున్నారు. గూఢచర్యానికి పాల్పడ్డారని ఆరోపిస్తూ పాకిస్తాన్‌లోని మిలటరీ కోర్టు సరబ్‌జిత్‌సింగ్‌కు 1991లో ఉరిశిక్ష విధించింది. లాహోర్ జైల్లో ఖైదీలు సరబ్‌జిత్‌పై దాడి చేయడంలో 2013లో సింగ్ మరణించారు. సింగ్ చనిపోవడంతో భారత్, పాక్‌ల మధ్య ఉద్రిక్తత్తలు పెచ్చరిల్లాయి. సింగ్ హత్య కేసులో తాంబాను, రమోను విచారించారు. 2018లో సాక్ష్యాధారాలు లేవంటూ వారిని విడిచిపెట్టారు. తాంబా ఇంట్లోకి చొరబడిన సాయుధులు ఆయనపై కాల్పులు జరిపారని లాహోర్ డిఐజి తెలిపారు. వెంటనే వారు మోటార్‌బైక్‌పై పారిపోయారని చెప్పారు.

ఇ-వేలం ప్రకటన (అగ్ని మరియు నీటి వల్ల దెబ్బతిన్న ఆటోమొబైల్ స్పేర్స్ నిలువలు)

మెసర్స్ స్పీడ్-ఎ-వే ప్రైవేట్ లిమిటెడ్, (సర్వే హ్యాండిల్డ్ బై: ర్యాంక్ ఐసస్‌ఎల్‌ఎ ప్రైవేట్ లిమిటెడ్)కు చెందిన **"అగ్ని& నీటికి దెబ్బతిన్న ఆటోమొబైల్ స్పేర్స్"** వాటిని **లంసం ప్రాతిపదికన** ఫ్రెంచ్‌తనగా "ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలాగే ఉంటుంది" ప్రాతిపదిక, డిస్పోజల్ కొరకు ఆసక్తిగల కొనుగోలుదారుల నుండి ఇ-వేలం ఫారాలను ఆహ్వానిస్తున్నారు. పై మెటీరియల్స్ యొక్క సర్వేక్షను విజయవాడ 11, ప్లాట్ నం.58, బ్లాక్-ఎ-1, నం.55-3-27, 1-ఎల్ఇ క్రాస్ రోడ్, ఆలోనగర్, విజయవాడ, ఆం.ప్ర. పిన్-520007 వద్ద శ్రీ రాజు దాస్-9910355611 నుండి ముందస్తు అనుమతి తీసుకొన్న తరువాత 16.04.24 నుండి 22.04.24 మధ్య పరిశీలించుకోవచ్చును. ఇ-వేలం అనునది 23.04.24న నిర్వహించబడుతుంది. ఇ-వేలం ఫారాల కొరకు, **సంప్రదించండి: మిస్ ఖుషి, మొబైల్: 9990857386, సల్వోర్ సెట్లర్స్ ప్రైవేట్ లిమిటెడ్ (డీలం చేయువారు)** చిరునామా: 203, 2వ అంతస్తు, ఉషాకిరణ్ బిల్డింగ్, ఆజాద్‌పూర్ కమర్షియల్ కాంప్లెక్స్, ఢిల్లీ-110033 లేదా వెబ్‌సైట్: **www.salvorsettlers.com.** నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. ఇ-వేలం ఫారం సమర్పించుట కొరకు చివరి తేది 23.04.24న మ॥ 12.30గం.లకు ముందు.

IN THE COURT OF THE HON'BLE XII ADDL. DISTRICT JUDGE AT VIJAYAWADA
E.P.No. 1266 / 2018
IN
A.O.P. No. 86 / 2015

Between :
M/s. Shriram Transport Finance Co. Ltd.,
Rep. by its Authorized Signatory ...DHR/Claimant
Vs
1. Ravi Reddy Komatla (Died)
2. Bala Rama Swamy Sannala ...JDRs/Respondents

NOTICE TO JDR NO.1&2 / RESPONDENTS

Sannala Bala Rama Swamy, S/o. Narayana Rao, D.No. 30-18-15, Durga Agaraharam, Inavolu Vari Street, Seetharampuram, Vijayawada - 520004

Take notice that the above Execution Petition filed by the DHR / Claimant praying orders against JDR No.2. The same is posted to **16-04-2024** for your appearance on that day you should attend the court in person or through an advocate at 10.30 A.M. failing which the matter will be decided in your absence by the Hon'ble Court.

(By order of the Hon'ble Court)
VULISE BRAHMAJI, M.A., L.L.M,
Advocate,
D.No. 8-268, Near Vijayalakshmi Theatre, Kanuru Road, Kamaiahthopu, NTR District - 520007
Cell No: 9440636278.
Mail ID: bjlawassociates@gmail.com

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ.
4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్,
ఆర్ ఆర్ అప్పారావు పీథ్, విజయవాడ, ఎపి - 520001.
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6 (2) /RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీత : మెస్సర్స్ శ్రీ మాత రైస్ మిల్, ప్రొ॥ కొమ్మర్ల సురేష్, డి.నెం. 3-13, ఎబి నగర్, చుండూరు, గుంటూరు జిల్లా. **తనఖాదారు : శ్రీ కొమ్మర్ల సురేష్,** తండ్రి : ప్రకాశ్‌రావు, డి.నెం. 3-13, ఎబి నగర్, చుండూరు, గుంటూరు జిల్లా.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం బ్యాంక వారి బకాయి వసూలు కొరకు **కొమ్మర్ల సురేష్, తండ్రి : ప్రకాశ్‌రావు** గారికి చెందిన ఆస్తి **అమ్మకం.**

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 04-01-2024** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 19-03-2024న** అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **ఎ.ఆర్.బి. బ్రాంచి** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు పెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది.

కాబట్టి, ఆస్తుల లావాదేవీలు చేస్తున్న లేదా ఇతరాత్ర ఇట్టి ఆస్తులు కొనుగోలు పట్ల ఆసక్తి గల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట లేదా (బి) పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా (సి) బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా (డి) ప్రైవేటు ఒప్పందం ద్వారా బ్యాంక్ ఆమోదయోగ్యమైన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు. విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి పక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 04-01-2024** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించిగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు.

షెడ్యూల్ ఆస్తి

1. తనఖా పెట్టబడిన స్థిరాస్తుల వివరాలు క్రింద వివరించబడ్డాయి : శ్రీ కొమ్మర్ల సురేష్, తండ్రి : కొమ్మర్ల ప్రకాశ్‌రావు గారి పేరిట గుంటూరు జిల్లా, తెనాలి ఎన్. ఆర్. ఓ., చుండూరు మండలం, అంబేద్కర్ నగర్ గ్రామ పంచాయితీ, చుండూరు, డి.నెం. 32/ఎ1 వద్ద 726 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఫ్యాక్టర్ భూమి మరియు అందలి నిర్మించిన బిల్డింగ్. **హద్దులు : తూర్పు :** కురుకుట్ల అబ్రహం గారి స్థలము, **దక్షిణం :** జాలాది రూబేను గారి స్థలము, **పడమర :** సర్కారు డొంక, **ఉత్తరం :** కురుకుట్ల అబ్రహం గారి స్థలము.
2. తనఖా పెట్టబడిన చరాస్తుల వివరాలు క్రింద వివరించబడ్డాయి :
ప్లాంట్ మరియు మెషినరీ.

తేది : 05-04-2024 సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

BANK OF MAHARASHTRA
బैंक ऑफ महाराष्ट्र Bank of Maharashtra
GUNTUR BRANCH(0411) Zonal office /Branch
GUNTUR (0411) TELE : 0863-2230527,2337471

AL17/Guntur/SARFAESI/2023-24 10/04/2024

పక్షపాతం లేకుండా ఎడి/హ్యాండ్ డెలివరీతో స్పీడ్ పోస్ట్
(రూల్ 8(1)) స్వాధీనతా నోటీసు

ఏదైతే, దిగువసంతకందారు అయిన బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (12) క్రింద సదరు అధికారాలను అధ్యాయనం చేస్తూ 20.01.2024న డిమాండ్ నోటీసును జారీ చేయడమైనది. పిలువబడిన ఋణగ్రహీతలు మరియు హామీదారులు. 1) శ్రీ. అన్న రామచంద్రారావు (ఋణగ్రహీత, మరణించారు) చిరునామా : హౌ.నం.22-5-167, మెదర్ బజార్, లాలాపేట, లాలాపేట పోలీస్ స్టేషన్ వద్ద, గంటూరు-522003. 2. శ్రీమతి. అన్న అనురాధ (ఋణగ్రహీత) చిరునామా : హౌ.నం.22-5-167, మెదర్ బజార్, లాలాపేట, లాలాపేట పోలీస్ స్టేషన్ వద్ద, గంటూరు-522003. 3. శ్రీ. అన్న నిథీష్ కుమార్ (చట్టపరమైన వారసులు) చిరునామా : హౌ.నం.22-5-167, మెదర్ బజార్, లాలాపేట, లాలాపేట పోలీస్ స్టేషన్ వద్ద, గంటూరు-522003. 4. శ్రీ. అన్న గిరి వెంకట దేవేష్ (చట్టపరమైన వారసులు) చిరునామా : హౌ.నం.22-5-167, మెదర్ బజార్, లాలాపేట, లాలాపేట పోలీస్ స్టేషన్ వద్ద, గంటూరు-522003. తిరిగి చెల్లించదగిన ఉన్న మొత్తం రూ.39,27,281/- (మూడు లొమ్మిది లక్షల ఇరవై ఏడు వేల రెండు వందల ఎనభై ఒక్క రూపాయలు మాత్రమే) 30.09.2023 నాటికి వర్తించని వడ్డీ/భవిష్యత్తు వడ్డీతో పాటు వర్తించే రేటు దబ్బూ.ఇ.ఎఫ్. 30.09.2023 ప్లస్ పోస్టు మరియు ఇతర ఖర్చులు మొదలైనవి పేర్కొన్న నోటీసు రసీదు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలెనని పేర్కొనడమైనది. నోటీసును రిజిస్టర్డ్ ఎడి పోస్ట్ మరియు స్పీడ్ పోస్ట్ ద్వారా పంపవలెను.

ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులు మొత్తం బకాయి చెల్లించుటలో విఫలమైనందున, ఋణగ్రహీతలు మరియు హామీదారులు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువుతూ చట్టం యొక్క సెక్షన్ 13 (4) క్రింద అతను అధికారాలను అధ్యాయనం చేస్తూ క్రింద వివరించిన ఆస్తిని 10.04.2024న దిగువసంతకందారుడు లాంఛనప్రాయంగా/భౌతికంగా స్వాధీనపరుచుకోవడమైనది.

ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులకు మరియు ప్రత్యేకించి సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపకూడదు మరియు ఆస్తితో ఏవిధమైన లావాదేవీలు జరుపదలచిన వారు పైన వివరించిన మొత్తం కొరకు బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రకు లోబడి జరుపవలెను.

ఋణగ్రహీతలను ఆహ్వానించడమేమనగా సదరు సెక్షన్ 13 యొక్క సబ్ సబ్ సెక్షన్ 8 ప్రకారం వారి యొక్క సెక్యూర్డ్ ఆస్తులను ఉన్న సమయములో రిడీమ్ చేసుకోగలరు. బ్యాంకుకు తనఖా పెట్టిన, బ్యాంకు స్వాధీనం చేసుకున్న ఆస్తుల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

సెక్యూరిటీ వివరాలు : ఛార్జ్ యొక్క స్వభావం : తనఖాకు సమానమైనవి : గుంటూరు జిల్లా, గుంటూరు ఉపజిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, అరండల్‌పేట 1 కి చెందిన టౌన్ సర్వే అరండల్‌పేట 1వ లైన్ 2/3 లైన్లు, టి.ఎస్.నం.491, బ్లాక్ నం.9, మున్సిపల్ పాత వార్డు నం.3, తనఖాకు సమానమైన రెసిడెన్షియల్ ఇంటి వద్ద డో.నం.6-1-45, ఆస్తి విస్తీర్ణం 165.5/9 చ.గ.లు. తో మున్సిపల్ మూల్యాంకనం నం.11840 బేరింగ్ డో.నం.6-1-45, ఆ ఉత్తరం వైపు విస్తీర్ణం 65.5/9 చ.గ.లు. తో పాత మూల్యాంకనం నం.11840/డి.ఎస్. కొత్త మూల్యాంకనం నం.44334 ఆస్తి ఉన్న హద్దులు : **తూర్పు :** 2వ లైన్ అరండల్‌పేట : 10'-0", **తూర్పు :** ఉన్నవ మహాలక్ష్మికి చెందిన ఆస్తి 29'-0", **పడమర :** మాజేటి గురువయ్య హై స్కూల్ గోడ 43'-0", **దక్షిణం :** ప్రేమ్ చంద్ గౌతం జైన్‌కు చెందిన ఆస్తి15'-0". మరలా **తూర్పు :** శ్రీ సాయి బాబా మందిరానికి చెందిన ఆస్తి 14'-0", **మరలా ఉత్తరం :** శ్రీ సాయిబాబా మందిరానికి చెందిన ఆస్తి 6'-9". ఈ సరిహద్దుల రెసిడెన్షియల్ సైట్ పరిధిలో 65.5/9 చ.గ.లు. లేదా 54.76 చ.మీ.లు. తో పాటు ఆర్‌సిసి గ్రౌండ్ మరియు ఒకటవ అంతస్తు దాబాలో కలిపి విద్యుత్ సర్వీస్ కనెక్షన్ నం.2140, డిపాజిట్లు, మున్సిపల్ పంపు కనెక్షన్ తో డిపాజిట్లతో దానిపై అన్నీ ఉపకరణాలు.

స్వాధీనతా తేది/స్వాధీనం చేసుకున్నది : 10.04.2024 బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర తరపున
తేది: 16.04.2024 (సం/-) చీఫ్ మేనేజర్ మరియు అధీకృత అధికారి
ప్రదేశం: గుంటూరు గుంటూరు శాఖ, విజయవాడ జోన్

CanFinHomes Ltd
(Sponsor: CANARA BANK)
HOME LOANS ◆ DEPOSITS
Translating Dreams into Reality

కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్
బ్రాంచి ఆఫీస్ : డి.నెం.76-14-95/11, 1వ అంతస్తు, ఆర్‌టిసి వర్క్‌షాప్ రోడ్డు, భవానీపురం, గొల్లపూడి, విజయవాడ-520012. ఫోన్ : 0866-2975223, 76250 79223
ఇ-మెయిల్ : gollapudi@canfinhomes.com
CIN No.L85110KA1987PLC008699

ఉద్దేశించిన అమ్మకం నోటీసు
Under Rule 8 (6) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002

టు
1) శ్రీమతి కరిష్మా సోని (ఋణగ్రహీత-1), భర్త. సహబాజ్ ఖాన్, ఫ్లాట్ నెం.202, 1వ అంతస్తు, నవ్య ఎన్‌క్లేవ్, ఇబ్రహీంపట్నం, కృష్ణా జిల్లా-521456.
2) శ్రీ పట్టాన్ సహబాజ్ ఖాన్ (ఋణగ్రహీత-2), తండ్రి. మహబూబ్ ఖాన్, ఫ్లాట్ నెం.202, 1వ అంతస్తు, నవ్య ఎన్‌క్లేవ్, ఇబ్రహీంపట్నం, కృష్ణా జిల్లా-521456.
3) శ్రీ పట్టాన్ మహబూబ్ ఖాన్ (హామీదారు), తండ్రి. పేర్ ఖాన్, డోర్ నెం.9-164, ఖాజీ నగర్, ఇబ్రహీంపట్నం (మం), కృష్ణా జిల్లా-521456.

నెం.1 & 2 దిగువ ఆస్తుల తనఖా ద్వారా మా బ్యాంకు శాఖ నుండి మీలో **నెం.1** కి చెందిన ఆస్తి పై గృహ ఋణం పొందినారు. సదరు ఋణం **తేది.29.12.2023** నాటికి ఎన్.పి.ఏ. అనగా నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడినది. అందుచే మీరు **తేది.01.01.2024** నాటి **డిమాండు నోటీసు** ప్రకారం బకాయి మొత్తం చెల్లించవలసినదిగా కోరడమైనది.

స్థిరాస్తి వివరములు

కృష్ణా జిల్లా, ఇబ్రహీంపట్నం రెవెన్యూ డివిజన్, ఇబ్రహీంపట్నం గ్రామం ఏరియా, సర్వే నెం.92/1 వద్ద గల విస్తీర్ణం 183-50 చ॥గ॥లు లేదా 153-43 చ॥మీ॥లులోని **"నవ్య ఎన్‌క్లేవ్"** అను పేరుతో ఉన్న అపార్ట్‌మెంట్ నందు 1వ అంతస్తులోని ఫ్లాట్ నెం.202. **హద్దులు : తూర్పు :** రవి వెంకట సువర్ణ గారి ఆస్తి, **దక్షిణం :** 21 అ॥ల వెడల్పు రోడ్డు, **పడమర :** 21 అ॥ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం :** అట్లూరి ఉమేష్ బాబు గారి ఆస్తి.

ఇందులో విస్తీర్ణం 28 చ॥గ॥లు లేదా 23-41 చ॥మీ॥లు అవిభాజ్యమైన నిర్దిష్టపరచని వాటాతో గల **"నవ్య ఎన్‌క్లేవ్"** నందు ప్లింత్ ఏరియా 821 చ॥అ॥లులో 1వ అంతస్తులోని ఫ్లాట్ నెం.202 మరియు 80 చ॥అ॥లులో పార్కింగ్ ఏరియా అన్ని ఉపయోగాలు మరియు సాధారణ ఈజిమెంటరీ హక్కులతో కలదు. **హద్దులు : తూర్పు :** ఓపెన్ టు స్కై, **దక్షిణం :** ఓపెన్ టు స్కై, **పడమర :** కారిడార్, **ఉత్తరం :** ఓపెన్ టు స్కై.

డిమాండ్ నోటీసు ప్రకారం మీరు బకాయి చెల్లించలేదు. అందుచే దిగువ సంతకందార అయిన అధీకృత అధికారి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8 తో చదివే సెక్షన్ 13(4) యొక్క ప్రొవిజన్ ప్రకారం సెక్యూర్డు స్థిరాస్తులను స్వాధీనం చేసికొన్నారు.

ఇందుమూలంగా కోరునది ఏమనగా లోన్ మొత్తం బకాయిలన్నీ అనగా **తేది.01.01.2024** నాటికి బకాయిలు **రూ.33,00,968/-** దీనితో కాంట్రాక్టు రేటు ప్రకారం అయిన వడ్డీ & ఖర్చులు చెల్లించవలసినదిగా కోరియున్నారు. ఈ విషయము గురించి మీకు ఆఖరిసారిగా ఇచ్చిన చిరునామాకు రిజిష్టర్డు పోస్టు ద్వారా నోటీసును పంపియున్నాము. అది అందకుండానే తిరిగి వచ్చినది. అందుచే ఈ పత్రికా ప్రకటన జారీ చేయడమైనది.

ఇది ఆఖరిసారిగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)లోని రూలు 8(6) ప్రకారం జారీ చేసిన నోటీసు. మీరు ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా పూర్తిగా బకాయి చెల్లించవలెను. విఫలమైనచో దిగువ సంతకందారు గారు వేలం తేదీ నిర్ణయించెదరు. వేలం నోటీసును ప్రచురించి సెక్యూర్డు స్థిరాస్తులను సెక్యూరిటైజేషన్ & రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం అమ్మకం చేసి, సెక్యూర్డు బకాయిలను రాబట్టుకొనెదరు.

తేది : 15.04.2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ (గొల్లపూడి) కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

మెరిసిన వలస కూలీ బిడ్డ

- **సిఇసిలో రాష్ట్ర స్థాయిలో నీలవేణికి ప్రథమ స్థానం**

ప్రజాశక్తి- కవిటి (శ్రీకాకుళం జిల్లా)

చదువుకు పేదరికం అడ్డు కాదని ఓ మత్స్యకార కుటుంబం నుంచి వచ్చిన విద్యార్థిని నిరూపించింది. ఆంధ్రా సరిహద్దు గ్రామమైన సొన్నాపూర్‌కు చెందిన బడే నీలవేణి ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో సిఇసి గ్రూపులో రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించి సత్తా చాటింది. నీలవేణి తల్లిదండ్రులు జీవనోపాధి నిమిత్తం తమిళనాడు రాష్ట్రంలో చెన్నైకి వలస వెళ్లారు. దీంతో ఆ విద్యార్థిని ఇచ్చాపురం మండలం డొంకూరులోని అమ్మమ్మ ఇంట్లో ఉంటూ పదో తరగతి వరకు చదువుకుంది. ఇంట్లో పరిస్థితుల నేపథ్యంలో అక్కడితోనే చదువు ఆపేయాలని సన్నిహితులు చెప్పినా, తన ఇంట పేదరికాన్ని పారదోలాలంటే దానికి చదువే సరైన మార్గమని నిర్ణయించ